భారతదేశ ఆర్థిక వ్యవస్థ సమస్యలు

- ఓ దేశం అభివృద్ధి చెందిన దేశమో, తక్కువ అభివృద్ధి చెందిన దేశమో తెలుసుకోవడానికి ఆ దేశ తలసరి జాతీయాదాయలు ఉపకరిస్తాయి. అయితే తలసరి స్థూల జాతీయోత్పత్తి కేవలం సాపేక్ష ఆర్థికాభివృద్ధిని మాత్రమే సూచిస్తుంది. ఇది సాంఘీక, ఆర్థిక సంక్షేమాన్ని వ్యక్తం చేయదు.
- 1986లో తలసరి స్థూల జాతీయోత్పత్తి 400 డాలర్ల కంటే తక్కువ ఉన్న దేశాలను తక్కువ అభివృద్ధి చెందిన దేశాలుగా 'ఐక్యరాజ్య సమితి' వర్గీకరించింది.
- సమాజంలోని కొన్ని వర్గాలు తమ ఆహార, గృహ, వస్త్రాలనే కనీస అవసరాలను కూడా తీర్చుకునే స్థితిలో లేకపోవడాన్ని, 'పేదరికం' అంటారు. డబ్బు లెక్కలో ధాన్యాలు, పప్పులు, పాలు మొదలైనవి కనీసావసరాలు. ఇవి అవసరమైన పరిమాణంలో లభ్యం కాకపోవటమే 'సంపూర్ణ దారిద్ర్యం'. కనీస పరిమాణంలో నిత్యావసర వస్తువుల వినియోగ వ్యయ పరిమాణం 'దారిద్ర్యరేఖ'.
- 5 నుంచి 10 శాతం వరకు జనాభాలోని పై వర్గ ఆదాయ స్థాయిల్ని అట్టడుగు వర్గంలోని 5 నుంచి 10 శాతం మంది ఆదాయ స్థాయిల్ని పోల్చడం ద్వారా 'సాపేక్ష దారిద్ర్యాన్ని' కొలుస్తారు.
- వాడుకలో ఉన్న వేతనాలతో అవసరమైనన్ని ఉద్యోగాలు ప్రజలకు లభించని స్థితి నిరుద్యోగ పరిస్థితి. కొందరు వ్యక్తులు వాడుకలో ఉన్న వేతనాలకు, పని చేయటానికి ఇష్టపడక (లేదా) విశ్రాంతి తీసుకోవడానికి ఇష్టపడటాన్ని ''స్వచ్ఛంధ నిరుద్యోగం''అంటారు.
- అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం, నిరుద్యోగం రెండూ ఒక్కటే. క్రమబద్ధంగా తగినంత పని లభించని వారు నిరుద్యోగులు.
- నిరంతరంగా సాధారణ ధరల స్థాయి పెరుగుతూ ఉంటే ''ద్రవ్యోల్బణం'' ఏర్పడుతుంది. పెట్టుబడి వ్యయం పెరగడం వల్ల సాధారణ ధరల పెరుగుదలను కలిగిస్తూ మొత్తం డిమాండ్ పెరిగిన స్థితిని ''డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణం'' అంటారు.
- అంతరంగిక (లేదా) అంతర్జాతీయ కారణాలవల్ల ఉత్పత్తి వ్యయం పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడితే దాన్ని ''కాస్ట్‌పుష్ ద్రవ్యోల్బణం'' అంటారు.
- ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల మధ్య సమన్వయం లేకపోతే ''నిర్మాణ సంబంధిత ద్రవ్యోల్బణం'' ఏర్పడుతుంది. లాటిన్ అమెరికాలో ఈ స్థితి ఉంది.
- విద్య, ఆరోగ్యం, రవాణా, విద్యుచ్ఛక్తి, గృహవసతి, నీటిపారుదల మొదలైనవి మానవాభివృద్ధికి అవసరమైన కనీస సేవలు.
- మానవాభివృద్ధి సూచిక జీవన ప్రమాణం, శిశు మరణాలు, సాధారణ ఆరోగ్యం అక్షరాస్యతాశాతం, విద్య, పారిశుధ్యం, తలసరి ఆదాయాలపై ఆధారపడి ఉంటుంది. అమర్త్యసేన్ ''మానవాభివృద్ధి

సూచిక''ను సూచించారు.

– భారీ, మధ్యతరహా, చిన్న తరహా ప్రాజెక్టుల మధ్య దూరాన్ని తగ్గించడానికి కమాండ్ ఏరియా అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టారు.

1. దారిద్ర్యరేఖను నిర్వచించి, సంపూర్ణ, సాపేక్ష పేదరిక భావనలు వివరించండి (4 మార్కులు)

ఎ. కనీస అవసరాలను తీర్చే వస్తువులను, కనీసభౌతిక పరిమాణాన్ని, వాటి ధరలతో గుణించి కనీస తలసరి వినియోగవ్యయాన్ని నిర్ణయిస్తారు.

బి. కనీస అవసరాలను తీర్చే వస్తువులని కనీసమొత్తంలో ధర చెల్లించి కొనుగోలు చేయలేక పోవడాన్ని, ''సంపూర్ణ పేదరికం'' అంటారు.

సి. జనాభాలో అత్యధిక ఆదాయం ఉన్న 5 నుంచి 10 శాతం ప్రజల ఆదాయ స్థాయిలను, చాలా తక్కువ ఆదాయం ఉన్న 5 నుంచి 10 శాతం ప్రజల ఆదాయ స్థాయిలను పోల్చే విధానాన్ని ''సాపేక్ష పేదరికం'' అంటారు.

2. తక్కువ అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందిన దేశాల మధ్య తేడాలను తెల్పుండి (4 మార్కులు)

	తక్కువ అభ్భిద్ధి చెందిన దేశం		అభివృద్ధి చెందిన దేశం
1.	తలసిరి ఆదాయం తక్కువ	1.	తలసరి ఆదాయం ఎక్కువ
2.	స్థూల జాతీయోత్పత్తి తక్కువ	2.	స్థూల జాతీయోత్పత్తి ఎక్కువ
3.	పారిశ్రామి కాభివృద్ధి తక్కువ	3.	అధిక పారిశ్రామిక పురోగతి
4.	జీవన ప్రమాణం ఎక్కువ	4.	జీవన ప్రమాణ స్థాయి ఎక్కువ
5.	విద్య, ఆరోగ్యం, తలసరి ఆహార వినియోగాలు తక్కువ	5.	విద్య, ఆరోగ్యం, తలసరి ఆహార వినియోగం ఎక్కువ
6.	UNO 1986 తలసరి ఆదాయం 350 డాలర్ల కంటే తక్కువగా ఉన్న దేశాలు నిమ్న ఆదాయ దేశాలు	6.	తలసరి ఆదాయం 350 డాలర్లు కంటే ఎక్కువ
7.	నిరుద్యోగం, పేదరికం ఎక్కువ	7.	నిరుద్యోగం, పేదరిక స్థాయి అత్యల్పం
8.	ఉదా।। భారత్, బంగ్లాదేశ్	8.	ఉదా।। అమెరికా, జపాన్

3. పేదరిక నిర్మూలన కార్యక్రమాలు ఏవి?

ఎ) IRDP: Integrated Rural Development Programme
సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం

బి) NREP National Rural Employment Programme
జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమం

సి) RLEGP Rural labour Employment genereting programme

గ్రామీణ కార్మిక ఉపాధి కల్పనా కార్యక్రమం

డి) JRY: Jawhar Rojgar Yojana

జవహర్ రోజ్‌గార్ యోజన

4. ఉపాధి పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఏవి? (2 మార్కులు)

ఎ) RWP: Rural Works Programme

గ్రామీణ పనుల కార్యక్రమం

బి) MFALS Marginal Farmers and Agricultural Labourers Scheme

సన్న కారు రైతుల, రైతుకూలీల పథకం

సి) SFDA Small Farmers Development Agencies

చిన్న రైతుల అభివృద్ధి సంస్థలు

5. విభిన్న ద్రవ్యోల్బణ భావనలు వివరించండి (2 మార్కులు)

ఎ) **డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణం:** పెట్టుబడి వ్యయం పెరగడం వల్ల మొత్తం డిమాండ్ పెరిగి ధరలు పెరుగడం.

బి) **కాస్ట్ పుష్ ద్రవ్యోల్బణం:** ఉత్పత్తి వ్యయం పెరగడం వల్ల ధరలు పెరుగడం.

సి) **నిర్మాణ సంబంధమైన ద్రవ్యోల్బణం:** వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల మధ్య సమన్వయలోపం వల్ల ధరలు పెరగడం.

ఖాళీలను పూరించండి

1. నిర్మాణ సంబంధమైన ద్రవ్యోల్బణం .....లో ఉంది
2. తలసరి స్థూల జాతీయోత్పత్తిని ..... సూచికగా ఉపయోగిస్తారు.
3. పేదరికం ..... ప్రాంతాల్లో కన్నా ..... ప్రాంతాల్లో ఎక్కువ
4. వాడుకలో ఉన్న వేతనాలకు ఉద్యోగాలు లభించిన స్థితి ..... నిరుద్యోగం
5. ..... నిరుద్యోగంలో ఉపాంత ఉత్పాదకత శూన్యం (లేదా) ఋణాత్మకం.
6. ప్రస్తుతం, అందరికీ ఆరోగ్యం అన్న పథకం .....గా మారింది.
7. గృహావసరాలను తీర్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న పథకం .....
8. జాతీయాదాయం పెరిగిత ప్రజల ..... పెరుగుతుంది.
9. ప్రపంచా బ్యాంకు లెక్కల ప్రకారం 1995 సం॥లో భారతదేశ తలసరి ఆదాయం .....
10. ఎక్కువ తలసరి ఆదాయం గల దేశం .....

జవాబులు

1. లాటిన్ అమెరికా 2. ఆర్థికాభివృద్ధి 3. గ్రామీణ, పట్టణ 4.అనిచ్ఛాపూర్వక

5. ప్రచ్ఛన్న నిరుద్యోగం 6. అట్టడుగు వర్గాల వారికి ఆరోగ్యం 7. ఇందిరా ఆవాస్‌యోజన, అర్బన్ బేసిక్ సర్వీసెస్ 8. జీవన ప్రమాణ స్థాయి 9. 340 డాలర్లు 10. అమెరికా సంయుక్త రాష్ట్రాలు

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. **అనిచ్ఛా పూర్వక, స్వచ్ఛంద నిరుద్యోగాల మధ్య బేధాన్ని గుర్తించిన ఆర్థిక శాస్త్ర వేత్త**

   ఎ) ఆడమ్‌స్మిత్ బి) జె.యస్.మిల్ సి) కారన్ మార్క్స్ డి) జె.ఎం. లీన్స్

2. **ఏ రకం నిరుద్యోగంలో ఉపాంత ఉత్పాదకత శూన్యం**

   ఎ) ప్రచ్ఛన్న నిరుద్యోగా బి) స్వచ్ఛంద నిరుద్యోగం

   సి) అల్పనిరుద్యోగం డి) అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం

3. **నిర్మాణ సంబంధిత నిరుద్యోగిత ఏ దేశంలో ఉంది?**

   ఎ) లాటిన్ అమెరికా బి) కెనడా సి) ఐర్లాండ్ డి) చైనా

4. భారతదేశంలో సగటు ఆయుః ప్రమాణం సం॥ల్లో

   ఎ) 50.8 బి) 60.8 సి) 55.8 డి) 65.8

5. **ప్రచ్ఛన్న నిరుద్యోగం ఎక్కువగా ఏ రంగంలో కన్పిస్తోంది.**

   ఎ) వ్యవసాయం బి) పారిశ్రామిక సి) సేవారంగం డి) వాణిజ్య రంగం

జవాబులు

1) డి 2) ఎ 3) ఎ 4) బి 5) ఎ

జతపరచండి:

1.	పేదరిక నిర్మూలన కార్యక్రమాలు	( ) ఎ) RWP; SFDA
2.	ప్రచ్ఛన్న నిరుద్యోగం	( ) బి) పారిశ్రామిక వాడలు
3.	అల్ప ఉపాధి	( ) సి) మొత్తం డిమాండ్ పెరిగి, ధరలు పెరగడం
4.	ఉపాధి కల్పనా కార్యక్రమాలు	( ) డి) వివిధ రంగాల మధ్య విరుద్ధ సంబంధాలు
5.	ప్రాంతీయాభివృద్ధి	( ) ఇ) I. A.Y : U.B.S
6.	డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణం	( ) ఎఫ్) CAD
7.	కాస్టు పుష్ ద్రవ్యోల్బణం	( ) జి) పెట్టుబడి వ్యయం పెరగడం వల్ల ధరలు పెరగడం
8.	నిర్మాణ సంబంధ ద్రవ్యోల్బణం	( ) హెచ్) SGSY : JGSY

9. సామాజిక ఆవాస గృహానిర్మాణం ( ) ఐ) సామాజిక పని గంటల కంటే తక్కువ పని

10. నీటిపారుదల పథకాలు ( ) జె) శ్రామికులు తమ నైపుణ్యం కంటే తక్కువ స్థాయి పని చేయడం

జవాబులు

1 – హెచ్ 2 – ఐ 3 – జె 4 – ఎ 5 – బి 6 – సి 7 – జి

8 – డి 9 – ఇ 10 – ఎఫ్